హ్యాపీ హ్యాపీగా..

- కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ వేడుకలు
- ఆనందాల ఉషోదయం నిండాలని అధికారుల ఆకాంక్ష

సాక్షి అమలాపురం: కొంగొత్త ఆశలతో జిల్లా వాసులు నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పాత ఏడాది మిగిల్చిన జ్ఞాపకాలను మననం చేసుకుంటూ... సరికొత్త ఆశలతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టారు. 2023కి ఘన వీడ్కోలు పలికారు. 2024కి గ్రాండ్ వెల్‌కమ్ చెబుతూ ఆనంద డోలికల్లో మునిగి తేలారు. 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ కేక్‌లు కట్ చేసి ఆటపాటలతో ఎంజాయ్ చేశారు. కొత్త సంవత్సరాన్ని నిండు మనసుతో ఆహ్వానించారు. ఉప్పొంగే ఉత్సాహం.. అవధులు లేని ఆనందంతో సంబరాల్లో మునిగితేలారు. పెద్దలు, పండితులు కొత్త ఏడాది అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. పట్టణాల నుంచి పల్లెల వరకూ యువత కేరింతలతో సందడి నెలకొంది. బైక్‌లపై ఫీట్లు చేశారు. బాణసంచా కాల్చారు. మరోవైపు ఆదివారం సాయంత్రం నుంచి మహిళలు ఇళ్ల ముందు వాకిళ్లను రంగు రంగుల ముగ్గులతో అందంగా తీర్చిదిద్దారు. జిల్లాకు చెందిన కీలక ఉన్నతాధికారులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నో అనుభవాలు నేర్పింది



2023 ఎన్నో అనుభవాలను నేర్పింది. నూతన సంవత్సరంలో జిల్లా వాసులంతా ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నా. విద్యార్థినీ విద్యార్థులు చదువుతో పాటు శాస్త్రీయ దృక్పథాన్ని వెలికితీయాలి. క్రీడా, సాంస్కృతిక పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాలి. తద్వారా జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకు రావాలి. జిల్లాలోని మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజలందరి సహకారంతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. జిల్లా సర్వతోముఖాభివృద్ధి సాధించాలని కొత్త ఏడాదిలో లక్ష్యంగా పెట్టుకున్నాం.

– హిమాన్షు శుక్లా, జిల్లా కలెక్టర్

సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి



కొత్త సంవత్సరంలో జిల్లా వాసులంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి. వారికి ఈ ఏడాది అంతా మంచి జరగాలి. ప్రజల జీవితాలలో వెలుగులు నిండాలి. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాలకు చేరే విధంగా జిల్లా యంత్రాంగం పని చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

– నుపూర్ అజయ్, జేసీ

ప్రణాళికాబద్ధంగా ముందుకు..



నూతన సంవత్సరంలో జిల్లా మరింత శాంతియుతంగా ఉండాలి. ఆ దిశగా ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలి. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. పోలీస్ శాఖ గత సంవత్సరం కంటే మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తుంది.

– ఎస్.శ్రీధర్, జిల్లా ఎస్పీ

మైత్రి మరింత బలపడాలి



పోలీసులు, ప్రజల మధ్య మైత్రి మరింత బలపడాలి. ప్రతి సమస్యను సామరస్య వాతావరణంలో పరిష్కరించుకునే సానుకూల ఆలోచనతో ముందుకు సాగాలి. అది ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుంది. జిల్లాలో అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. పాత సంవత్సరంలో పోలీసులకు సహకరించినట్లే ఈ ఏడాదీ ప్రజలు సహకారం అందించాలి.

– ఖాదర్ బాషా, ఏఎస్పీ

ఎస్సైగా ఎంపికైన రమేష్‌కు అభినందనలు

అంబాజీపేట: ఇటీవల జరిగిన ఎస్సై ఉద్యోగానికి అర్హత సాధించిన ఉప్పలగుప్తం మండలం, గోపవరానికి చెందిన తాళ్ల రమేష్‌ను అంబాజీపేటకు చెందిన కొల్లి శ్రీను ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. రమేష్‌ను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్.సుధాకర్, బి.సురేష్, జి.సత్యనారాయణ, కె.బాలకృష్ణ, కె.గోపి పాల్గొన్నారు.

యోగా శిక్షణ తరగతులు ప్రారంభం

పి.గన్నవరం: మండలంలోని పప్పులవారిపాలెంలో కొత్తపేటకు చెందిన స్వామి వివేకానంద యోగాశ్రమం గురువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత యోగా శిక్షణ తరగతులను వైఎస్సార్‌సీపీ నాయకుడు పప్పుల కర్ణ ప్రారంభించారు. సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని వివరించారు. అనేక అనారోగ్య సమస్యలను యోగా దూరం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పప్పుల రాజా, పప్పుల సత్యప్రసాద్, పప్పుల శ్రీనివాసరావు, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



మామిడికుదురులో యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓలు

మామిడికుదురు: యూటీఎఫ్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈఓలు ఎస్‌వీవీఎస్ లక్ష్మీ నారాయణ, మోకా వెంకన్న బాబు ఆదివారం ఆవిష్కరించారు. మామిడికుదురు ఎమ్మార్సీ కార్యాలయం వద్ద డైరీతో పాటు క్యాలెండర్, ఫోన్‌బుక్, స్టికర్లు ఆవిష్కరించారు. ఎంఈఓలు లక్ష్మీనారాయణ, వెంకన్నబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు జీఎస్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బాలం పెద్దిరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు రాయుడు నాగేశ్వరరావు, ఎం.సత్యనారాయణ, టీఆర్‌కే గణపతిరావు, జి.మురళీకృష్ణ, కె.సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా పంపిణీ

అంబాజీపేట: ఇటీవల చిరతపూడికి చెందిన పువ్వాడ శ్రీను గుండెపోటుతో శనివారం మృతి చెందడంతో వైఎస్సార్ బీమాను పంపిణీ చేశారు. ప్రభుత్వం తక్షణ సాయం కింద మృతుడి తల్లి పద్మావతికి రూ.10 వేల నగదును సర్పంచ్ కోట బేబిరాణి, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వలంటీర్ శిరీష, పచ్చిపాల శ్రీను, కుంపట్ల అబ్బు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు క్రీడాకారుల ఎంపిక



జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

అంబాజీపేట: జాతీయ స్థాయి తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలకు అంబాజీపేట క్రీడాకారులు ఎంపికైనట్లు తైక్వాండో సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు తెలిపారు. స్థానిక క్రీడాప్రాంగణంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఆదివారం పలువురు అభినందించారు. త్రిమూర్తులు మాట్లాడుతూ ఈ నెల 29, 30 తేదీల్లో విజయవాడ ఏపీఎస్‌ఆర్‌ఎంసీ హైస్కూల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీల్లో జూనియర్ బాలుర విభాగంలో విజయ రాఘవేంద్ర (బ్రాంజ్ మెడల్), సీనియర్ బాలికల విభాగంలో కొరిగి నందు కె.వైష్ణవి, బీహెచ్‌ఎల్ సామ్యలు గోల్డ్ మెడల్స్‌ను, పూయ్‌స్ విభాగంలో పి.భార్గవి శ్రీకళ, కె.వైష్ణవిలు గోల్డ్ మెడల్స్ పొందారన్నారు. ఈ నలుగురు క్రీడాకారులు జనవరిలో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొనున్నారన్నారు.

'కంభంపాటి'కి ఘన సన్మానం



అవిడిలో ఉత్తమ ఉపాధ్యాయుడు కంభంపాటిని సత్కరిస్తున్న సర్పంచ్ రెడ్డి చంటి తదితరులు

కొత్తపేట: మండలంలోని అవిడి గ్రామానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు కంభంపాటి సూర్యనారాయణను అవిడి గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం పి.గన్నవరం మండలం నరేంద్రపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ విద్యార్థులకు విద్యాబోధనలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా పాఠశాలల్లో విద్యార్థుల పేరెంట్స్ నుంచి అభినందనలు అందుకున్నారు. అలా 2005 నుంచి డివిజన్ 9 సార్లు, జిల్లా స్థాయిలో 5 సార్లు ప్రభుత్వం నుంచి, వివిధ సంస్థల నుంచి తాజాగా ఈ ఏడాదీ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఆయన విద్యా సేవలను గుర్తించిన అవిడి గ్రామస్తులు సర్పంచ్ రెడ్డి చంటి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు దూళి సూరిబాబు, కొత్తపేట హెచ్‌డీసీ సభ్యుడు పల్లి దిలీప్‌కుమార్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ నామాడి రాజారత్నం, పర్సన్ పడమట సూర్యప్రకాశరావు, పార్టీ నాయకులు కొండేటి శ్రీనివాస్, కుంచే వెంకట్రావు, చప్పిడి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే విజయాలే..



అంబాజీపేటలో ఉచిత స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రమాదేవి

అంబాజీపేట: పట్టుదల, క్రమశిక్షణతో పాటు ఇష్టపడి ప్రణాళికాబద్ధంగా చదివితే విజయాలు తమ వెంటే ఉంటాయని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మోకా రమాదేవి అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్‌లో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘ అధ్యక్షుడు నందిక వెంకటేశ్వరరావు అధ్యక్షతన గ్రూప్–1, 2ల విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఆదివారం ఉచితంగా పంపిణీ చేశారు. రమాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సాంకేతిక నైపుణ్యంతో చదవడం వల్ల ఫలితాలు పొందవచ్చన్నారు. ఏదైనా కష్టపడి ఇష్టంగా చదివితే భవిష్యత్ బంగారు బాట అవుతుందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుంచి 400 మంది విద్యార్థులు గ్రూప్–1, 2 నమూనా పరీక్షకు హాజరయ్యారన్నారు. వీరిలో అత్యధిక మార్కులు వచ్చిన 100 మందికి ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. మరో 100 మందికి ఉచిత కోచింగ్ కూపన్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, కొర్లపాటి కోటబాబు, జిల్లా సంక్షేమ కార్యదర్శి గోసంగి బంగార్రాజు, గెడ్డం ప్రదీప్, గూటం సాయి, పరమట నాని, వెన్నపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మోదీ హయాంలోనే దేశాభివృద్ధి



పల్లిపాలెం సభలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమా

మలికిపురం: ప్రధాని మోదీ హయాంలోనే దేశం అభివృద్ధి పథంలో సాగుతుందని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు ఎంఏ వేమా అన్నారు. ఆదివారం మండలంలోని గూడపల్లి పల్లిపాలెం, పడమటి పాలెం గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో జరిగిన సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదరికం నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలను అందిస్తుందని ఆయన అన్నారు. గత పాలనలో చేయని అభివృద్ధిని ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్నారని ఆయన అన్నారు. గ్రామ సర్పంచ్‌లు పెచ్చెట్టి నరసింహస్వామి, అకుల చినవెంకన్న నాయుడు, అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సభలు జరిగాయి. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడబాల సత్యనారాయణ, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి మాలే శ్రీనివాస నగేష్, నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ అడబాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శోభాయాత్ర

మామిడికుదురు: అయోధ్య శ్రీరాముని అక్షతలను ఊరేగిస్తూ ఆదివారం మండలంలోని రెండు గ్రామాల్లో శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. కొమరాడ, అప్పనపల్లి గ్రామాల్లో అక్షతలను శిరస్సుపై పెట్టుకుని శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. జై శ్రీరామ్, జైజై శ్రీరామ్ నినాదాలతో భక్తులు సందడి చేశారు. కడలి ప్రసాద్, వలవల పెదబాబు, చెల్లింగి ఏసుబాబు, భైరిశెట్టి కోటేశ్వరరావు, కడలి శ్రీనివాస్, కాపవరపు గోపాలకృష్ణ తదితరులు శోభాయాత్రలో పాల్గొన్నారు.

స్థానికులకే టీడీపీ టికెట్ కేటాయించాలి

మామిడికుదురు: పి.గన్నవరం టీడీపీ టికెట్ స్థానికులకే కేటాయించాలని మాల, మాదిగ సామాజికవర్గాలకు చెందిన స్థానిక టీడీపీ ఆశావహులు డిమాండ్ చేశారు. పాశర్లపూడిలో ఆదివారం జరిగిన ఆశావహుల సమావేశానికి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చుట్టుగుళ్ల కిశోర్ అధ్యక్షత వహించారు. స్థానికేతరుల పేర్లతో అభిప్రాయ సేకరణ చేయడం, స్థానికులను విస్మరించడంపై సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై త్వరలో టీడీపీ అధినేత చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను కలిసి స్థానిక అంశాన్ని బలంగా వినిపిస్తామన్నారు. సమావేశంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

















రైతు సంక్షేమానికి సీఎం కృషి

ఆత్రేయపురం: రైతుల సంక్షేమానికి సీఎం జగన్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని పులిదిండి, వెలిచేరు తదితర గ్రామాల్లో పర్యటించారు. పులిదిండి గ్రామంలో రూ.9 లక్షలతో సొసైటీ భవనం మరామతులు పూర్తి చేసి ప్రారంభించారు. రూ.5 లక్షలతో నిర్మించిన కల్వర్టును ప్రారంభించారు. వెలిచేరు హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీలో పాల్గొని విద్యార్థులకు పలు సూచనలిచ్చారు. పులిదిండిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరలా గెలిపించుకోవాలని, అప్పుడే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. దేవాలయాల కోసం సుమారు రూ.5 కోట్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం, గోపాలపురం వంటి దేవస్థానాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జెడ్పీటీసీ బోణం సాయిబాబు, పార్టీ మండల కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, మండల వైస్ ఎంపీపీ పెన్మెత్స బంగార్రాజు, సీనియర్ పార్టీ నాయకులు కునాథరాజు రంగరాజు, కొరుప్రోలు వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు కొల్లి శ్యాంసన్, సర్పంచ్‌లు గాదిరాజు రామకృష్ణంరాజు, పాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పులిదిండిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

కోటి ఆశలతో.. స్వాగతం

- వాడవాడలా నూతన సంవత్సర వేడుకలు
- రంగుల రంగవల్లులతో వీధులు

కొత్తపేట: నూతన సంవత్సరం ప్రారంభ వేళ సంబరాలు అంబరాన్నంటాయి. యువత కేరింతలు, మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలంకరణలు, బాణసంచా కాల్పులు, రంగు రంగుల రంగవల్లులు, కోటి ఆశలు నడుమ కొత్త సంవత్సర వేడుకలను వాడవాడలా ఘనంగా జరుపుకొన్నారు. 2023 జ్ఞాపకాలను గుండెల్లో పదిలపర్చుకుని నూతన సంవత్సరం వేళ నుంచి తమ ఇంట అన్నీ శుభాలే కలగాలని కోరుకుంటూ 2024కి స్వాగతం పలికారు. కొత్తపేట, పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గాల్లో ఆదివారం రాత్రి కొత్త సంవత్సర స్వాగత సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు.



కొత్తపేటలో విక్రయాలకు సిద్ధమైన న్యూ ఇయర్ బొకేలు, పూలమాలలు

దుకాణాల వద్ద సందడి

ప్రధానంగా మండల కేంద్రాల్లో వస్త్ర, స్వీట్‌స్టాల్స్, పండ్లు, పూలు, గ్రీటింగ్స్, రంగవల్లుల రంగుల దుకాణాలు, పలుచోట్ల ప్రత్యేకంగా బెంగళూరు ఫ్లవర్ బొకేలు, గ్రీటింగ్ కార్డుల స్టాల్స్ ఏర్పాటు చేశారు. బేకరీల్లోనే కాక పలు స్వీట్‌స్టాళ్లలో ప్రత్యేక కేక్‌లు తయారు చేశారు. మాంసాహార హోటళ్లు, రెస్టారెంట్లలోనే కాక ప్రత్యేక వంటకాలతో ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ వెలిశాయి. ఆయా దుకాణాల వద్ద వినియోగదారుల సందడి నెలకొంది.

బ్రెయిన్ ఫీడ్ అవార్డు గ్రహీతకు సన్మానం

మామిడికుదురు: ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసిన డీవీవీ సత్యనారాయణ అందరికీ ఆదర్శనీయుడని పలువురు వక్తలు కొనియాడారు. జాతీయ స్థాయిలో బ్రెయిన్ ఫీడ్ అవార్డు అందుకున్న డీవీవీ సత్యనారాయణను ఆదివారం మామిడికుదురులో ఘనంగా సత్కరించారు. రాజోలు డివిజన్ అధ్యక్షుడు, జిల్లా గౌరవాధ్యక్షుడు ఆర్.గోపీనాథ్ అధ్యక్షతన జరిగిన సభలో డీవీఎస్ విద్యా రంగానికి అందించిన సేవలను కొనియాడారు. అవార్డు గ్రహీత డీవీవీ సత్యనారాయణ, భ్రమరాంబ దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మోకా రంగారావు, అడబాల ఈశ్వరరావు, జక్కంపూడి శివప్రసాద్, ముత్యాల సత్యనారాయణ, డి.సునోజ, యక్కలదేవర నాగన్నబాబు, గుబ్బల మానికాదేవి పాల్గొన్నారు.































